# మోడల్ పేపర్

## సర్వ శిక్షా అభియాన్ – ఆంధ్రప్రదేశ్

## 7వ తరగతి – సంగ్రహణాత్మక మదింపు – I (2014-2015)

## సాంఘిక శాస్త్రము

విద్యార్థిపేరు : ..............................................................సమయం : 2.30 గం.

రోలు నెం. : .............................................................. మార్కులు : 100

| విద్యా ప్రమాణాలు | విషయావగాహన | పాఠ్యాంశాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం | సమాచార నైపుణ్యాలు | సమకాలీన అంశాలపై ప్రతిస్పందన – ప్రశ్నించడం | పట నైపుణ్యాలు | ప్రశంస, సున్నితత్వం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| ప్రశ్నల క్రమ సంఖ్య | 1 – 23 | 24 | 25, 26 | 27 | 28,29 | 30 | 30 |
| కేటాయించిన మార్కులు | 40 | 10 | 15 | 10 | 15 | 30 | 100 మార్కులు |
| పొందిన మార్కులు | | | | | | | |
| గ్రేడు | | | | | | | |

**I. విషయావగాహన (40 మార్కులు)**

**ఎ) ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి. 2×10=20 మార్కులు**

1. ఐరోపావాసుల జీవనవిధానం, శీతోష్ణస్థితుల మీద అట్లాంటిక్ మహాసముద్ర ప్రభావాన్ని వివరించండి.

2. తుఫానులు, వరదల సమయాల్లో ఎదురయ్యే ఇబ్బందులను వివరించండి.

3. కాకతీయులు 'ఆంధ్రరాజులు' అని కీర్తించబడ్డారు. ఎందువలన?

4. చోళుల కాలంలో దేవాలయాలు ఏ విధంగా ప్రాముఖ్యత వహించాయి?

**బి) క్రింది ప్రశ్నలలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2×5=10 మార్కులు**

5. పోటుపాట్ల గురించి వివరించండి. ఇవి చేపలు పట్టడానికి ఏ విధంగా అనుకూలమో తెలపండి.

6. మధ్యధరా సముద్రానికి ఆ పేరు ఎలా వచ్చిందో వివరించండి.

7. పటాలను అధ్యయనం చేయడం ద్వారా మనం ఏయే అంశాలను తెలుసుకోవచ్చు?

8. తమిళప్రాంతంలో నీటిపారుదల పనుల అభివృద్ధి రాజుల కాలంలో ఏ విధంగా జరిగింది?

**సి) అన్ని ప్రశ్నలకూ జవాబులివ్వండి.** **5×1=5 మార్కులు**

9. భూగర్భజలాలు అనగా నేమి?

10. గోదావరి నదికి పడమటి నుండి తూర్పుకు ప్రవహించడానికి కారణం ఏమిటి?

11. ద్వీపకల్పమునకు ఉదాహరణలివ్వండి.

12. కోటల వద్ద కందకాలను ఎందుకు తవ్వించేవారు?

13. శాసనాలలో ఉండే 'ప్రశస్తి' అనే విభాగం వలన ప్రయోజనమేమి?

**డి) సరైన జవాబును గుర్తించండి.** **10×½=5 మార్కులు**


14. జలయుత గ్రహము ( )

ఎ) భూమి బి) అంగారకుడు సి) శుక్రుడు డి) బృహస్పతి

15. పారిశ్రామిక విప్లవం ముందుగా ................ ఖండంలో సంభవించింది ( )

ఎ) ఆసియా బి) ఐరోపా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా

16. పటంలో రైలు మార్గాలను చూపేగుర్తు ( )

ఎ)  బి)  సి)  డి) 

17. మన రాష్ట్రం తుఫాను నష్టాలకు ఎక్కువగా గురవుతున్నది. కారణం ( )

ఎ) పొడవైన తీరరేఖ ఉండడం బి) ఖండాంతర్గత ప్రాంతం కావడం

సి) పీఠభూమి కావడం డి) అడవులు తక్కువగా ఉండడం

18. ఈ రోజుల్లో చెరువులకు సంబంధించి ఇది నిజం కాదు ( )

ఎ) చెరువులు కనుమరగువుతున్నాయి బి) నిర్లక్ష్యానికి లోనవుతున్నాయి

సి) 'స్థలాలు'గా మారిపోతున్నాయి డి) తాగునీటి వనరులుగా వృద్ధి అవుతున్నాం

19. భూగర్భజలాలను పొదుపుగా వాడుకోవాలి. ఎందుకంటే ( )

ఎ) అవి ఆరోగ్యానికి మంచిదికాదు బి) అవి పరిమితంగా ఉన్నాయి

సి) అవి చాలా లోతు నుంచి రావాలి డి) అవి చాలా తీయగా ఉంటాయి

20. భూమధ్య రేఖా ప్రాంతం నుండి ధృవాలవైపుకు ప్రవహించేవి ( )

ఎ) ఉష్ణ ప్రవాహాలు బి) శీతల ప్రవాహాలు సి) మంచునదులు డి) ఏవీకాదు

21. భావనపాడు ప్రజలలో ఎక్కువమంది ............ ని పూజిస్తారు ( )

ఎ) గంగమ్మ బి) పోలేరమ్మ సి) బతుకమ్మ డి) అంకాలమ్మ

22. కాకతీయు రాజులు నాయకులను తరచుగా కొత్త ప్రదేశాలకు మార్చేవారు కారణం ( )

ఎ) అన్ని ప్రాంతాలూ నాయకులకు తెలియాలని బి) వారు స్థానికంగా బలపడవద్దని

సి) మార్పు కోసము డి) నాయకులు కోరుకున్నారని

23. చరిత్రను గ్రహించడానికి ఉపయోగకరమైనవి ( )

ఎ) శాసనాలు బి) గ్రంధాలు సి) నాణేలు డి) ఇవన్నీ

## II. ఇచ్చిన అంశాన్ని చదివి, అర్థం చేసుకుని వ్యాఖ్యానించడం. 10 మార్కులు

**24.** **ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు రాయండి. 1 × 10 = 10 మార్కులు**

ఈ తరం వారు నీటిని పాత తరం వారి నుండి పవిత్రమైన ఆస్తిగా పొందారు. మనం పొందినట్లే మన రాబోయే తరాలవారికి ఈ ఆస్తిని అందించాలి. నీటిని పొదుపుగా వినియోగించే పద్ధతులను అభివృద్ధి పరచాలి. లేకపోతే భవిష్యత్ తరాలవారు నీటికోసం యుద్ధాలకు పాల్పడవచ్చు.

నీటి వనరుల ప్రాముఖ్యం, వినియోగం, పరిరక్షణ గురించి వ్యాఖ్యానించండి.

(లేదా)

రాజ కుటుంబాలలోని ముప్పమాంబ వంటి స్త్రీలు దేవాలయాల నిర్మాణానికి అధికంగా భూములను దానాలు చేశారు. ఇతర సంపన్న వర్గాల స్త్రీలు కూడా భూదానాతో పాటు గోవులు, నగదు, బంగారం మొదలైనవి దానమిచ్చారు. దీనివల్ల నాటి సమాజంలో మహిళలకు ఆస్తులు, ఆర్థిక స్వతంత్రం ఉన్నట్లు తెలుస్తున్నది.

నేటి సమాజంలో మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉందా? మీ అభిప్రాయాన్ని రాయండి.

## III. సమాచార నైపుణ్యాలు (15 మార్కులు)

**25. మీ గ్రామ లేదా పట్టణ సమీపంలోని వివిధ జలవిభాగాల వివరాలను కింది పట్టికలో నమోదు చేయండి.**

**5×2=10 మార్కులు**

| భాషలు | జలభాగం పేరు | ఉపయోగాలు | పరిమితులు |
|---|---|---|---|
| | | | |

**26. క్రింది పట్టికను పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి.** **5×1=5 మార్కులు**

చోళుల శాసనాలు – భూముల రకాలు

| క్ర.సం. | భూమి రకం | వివరము |
|---|---|---|
| 1 | వెల్లన్‌వాగై | బ్రాహ్మణేతర రైతులకు చెందిన భూమి |
| 2 | బ్రహ్మదేయ | బ్రాహ్మణులకు ఇచ్చిన భూమి |
| 3 | శాలభోగ | పాఠశాల నిర్వహణకు ఉపయోగించిన భూమి |
| 4 | దేవాదాన, తిరునాముత్తుక్కని | దేవాలయాలకు బహుకరించిన భూమి |
| 5 | పళ్ళిచ్ఛందం | జైన సంస్థలకు విరాళంగా ఇచ్చిన భూమి |

1. పాఠశాల నిర్వహణకు ఉపయోగించిన భూమిని ఏమంటారు?

2. దేవాలయాలకు చెందిన భూమి రకం ఏది?

3. వెల్లన్‌వాగై ఎవరికి చెందిన భూమి

4. బ్రాహ్మణులకు ఇచ్చిన భూమి రకం ఏది?

5. జైన సంస్థలకు విరాళంగా ఇచ్చిన భూమి రకం ఏది?

## IV. సమకాలీన అంశాల పట్ల ప్రతిస్పందన - ప్రశ్నించడం (10 మార్కులు)

**ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి.** **1×10=10 మార్కులు**


27. మీ ప్రాంతంలో భూగర్భజలాల వినియోగం సక్రమంగా జరుగుతోందా? వివరించండి.

(లేదా)

కాకతీయుల కాలంలో స్త్రీలకు పరిపాలన ఎందుకు కష్టతరంగా ఉండేదో తెలిపి, ఇది నేటికి ఎలా భిన్నమైనదో వివరంచండి.

## V. పటనైపుణ్యాలు (15 మార్కులు)

28. కింది పటాన్ని పరిశీలించి దిగువ ప్రశ్నలకు జవాబులివ్వండి. 5×2=10 మార్కులు




1) గోదావరి నది ఉపనదులను రాయండి.

2) కృష్ణా నది ఉపనదులను రాయండి.


3) పెన్నా నది ఉపనదులను రాయండి.

4) ఈ నదులన్నీ ఏ దిక్కుకు ప్రవహిస్తున్నాయి? ఏ సముద్రంలో కలుస్తున్నాయి?

5) ఏయే నదులకు డెల్టాలు ఉన్నాయి?

29. ఇచ్చిన ఐరోపా పటంలో క్రింది వానిని గుర్తించండి. 5×1=5 మార్కులు

1) ఫ్రాన్సు 2) రష్యా 3) ఇటలీ 4) నార్వే 5) బ్రిటన్




**VI. ప్రశంస, సున్నితత్వము (10 మార్కులు)**

**ఏదైనా ఒక ప్రశ్నకు జవాబు ఇవ్వండి. (1×10 = 10 మార్కులు)**

30. రుద్రమదేవి గొప్పతనాన్ని వివరించండి.

(లేదా)

జలవనరుల పరిరక్షణకు సంబంధించిన ఏవైనా 5 నినాదాలు తయారు చేయండి.